క్లుప్తంగా

త్రివిక్రముడిగా అప్పన్న



త్రివిక్రముడి అలంకరణలో అప్పన్న

సింహాచలం: సింహగిరిపై నిర్వహిస్తున్న రాపత్తు ఉత్సవాల్లో భాగంగా శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి శనివారం త్రివిక్రముడి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చాడు. స్వామి వారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని అలంకరించి శ్రీదేవి,భూదేవి సమేతంగా పల్లకిలో అధిష్ఠంప జేశారు. ఆళ్వారులను మరో పల్లకిలో వేంచేయజేసి సాయంత్రం సింహగిరి మాడ వీధుల్లో ఘనంగా తిరువీధి నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు.

ఘనంగా ట్రెడిషన్ డే



కళాశాల ఆవరణలో వేసిన రంగవల్లులు

గోపాలపట్నం: నరవలోని విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఎంబీఏ డిపార్ట్‌మెంట్‌లో ట్రెడిషన్‌డేను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని కళాశాల డైరెక్టర్ బి. భాస్కర్, ప్రిన్సిపాల్ డాక్టర్ వి. శ్రీధర్ పట్నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సంప్రదాయాలు, సంస్కృతి విద్యార్థులకు తెలియజేసేందుకు ఈ ట్రెడిషన్ డే నిర్వహిస్తున్నామని తెలిపారు. కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంబీఏ విభాగాధిపతి ఆడారి తులసీ నాయుడు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఫార్మా ప్రమాదంపై సమగ్ర విచారణకు డిమాండ్



నిరసన ర్యాలీ చేస్తున్న సీఐటీయూ నాయకులు

పరవాడ: ఫార్మాసిటీలో స్మైలెక్స్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై అధికారులు సమగ్ర విచారణ జరిపి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. స్మైలెక్స్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై విచారణ జరిపించాలని కోరుతూ శనివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. గనిశెట్టి మాట్లాడుతూ పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు సరైన భద్రత కల్పించని కారణంగా ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నా యాజమాన్యం భద్రతపై దృష్టి సారించకపోవడం విచారకరమన్నారు. ర్యాలీలో సీఐటీయూ నాయకులు జి.సింహాచలం, ఆర్.ప్రసాద్, బి.లోవరాజు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న రామానుజ జీయర్



అప్పన్న ఆలయంలో అహోబిల రామానుజ జీయర్

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని శనివారం అహోబిల రామానుజ జీయర్‌స్వామి దర్శించుకున్నారు. ఆలయ బేడా మండపంలో ప్రదక్షిణ చేశారు. స్వామికి పూజలు నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఆలయ ఏఈవో నరసింహరాజు స్వామీజీకి ప్రసాదం అందజేశారు.

నేడు సొసైటీ మహాజనసభ

సింహాచలం: అడవివరం కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ మహాజనసభ ఆదివారం నిర్వహిస్తున్నట్టు సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి తెలిపారు. ప్రియాగార్డెన్స్‌లోని స్వామి బృందావనంలో ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమవుతుందని, సంఘ సభ్యులంతా పాల్గొనాలని కోరారు.

పింఛన్‌తో అవ్వాతాతలకు భరోసా



95వ వార్డులో పింఛన్ అందజేస్తున్న కార్పొరేటర్ ముమ్మన దేముడు



93వవార్డులో కొత్త పింఛన్లు అందజేస్తున్న దాసరి రాజు



అడవివరంలో పింఛన్ అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సింహాచలం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో బడుగు బలహీన వర్గాలకు భరోసా కల్పించి అండగా నిలిచారని 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు అన్నారు. వార్డు పరిధిలోని లక్ష్మీపురంలో శనివారం పింఛన్ల పంపిణీ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పింఛన్‌దారుల ఇళ్లకు వెళ్లి రూ. 2750 చొప్పున నగదు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి రెండుకళ్లుగా చేసుకుని సీఎం వైఎస్ జగన్ పాలన చేస్తున్నారన్నారు. పింఛన్ పెరగడంతో అవ్వాతాతలు తమకు భరోసా లభించిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మనలత జోబ్‌దాస్, చిట్టిబోయిన అప్పలరాజు, కాళ్ల సురేష్, పరవాడ నర్సింగరావు, కంచిబోయిన సంతోష్, చిట్టిబోయిన తులసి, బొడ్డు దేవుడుబాబు, ఆర్పీ దేవి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

- 93వవార్డులోని కృష్ణానగర్‌లో శనివారం లబ్ధిదారులకు వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు దాసరి రాజు పెరిగిన పింఛన్ రూ. 2750 అందజేశారు. అలాగే 12 మందికి కొత్త పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దాసరి సత్తిబాబు, హర్ష, హరిప్రసాద్, శ్రీకాంత్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.
- జీవీఎంసీ 98వ వార్డు పరిధి అడవివరంలోని కుమ్మరిదిబ్బ ఏరియాలో వైఎస్సార్‌సీపీ వార్డు కన్వీనర్లు లోగిశ మాధవ, లంక సత్తిబాబు, మధు లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వార్డు నాయకులు బోర కృష్ణారెడ్డి, నడింపల్లి రామరాజు, తొమురోతు రాము పాల్గొన్నారు.

వైవీ సుబ్బారెడ్డి దృష్టికి పంచగ్రామాల భూసమస్య



వైవీ సుబ్బారెడ్డికి అప్పన్న జ్ఞాపిక అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి, అప్పలస్వామి

సింహాచలం: వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి దృష్టికి పంచగ్రామాల భూ సమస్యను తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో

శనివారం భీమిలిలో అడవివరం కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి తదితరులు పంచగ్రామాల ప్రజల ఇబ్బందులను వివరించారు. సింహాచలం దేవస్థానం భూపరిరక్షణ విభాగం అధికారులు చేస్తున్న దాడులతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. ఇళ్ల మరమ్మతులు చేసుకోవడానికి కూడా అడ్డంకులు ఏర్పడుతున్నాయని వివరించారు. ఈవిషయం సుబ్బారెడ్డి సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో 98వవార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు, నాయకులు పీతల విష్ణుమూర్తి, సొసైటీ డైరెక్టర్లు కోరాడ ఈశ్వరరావు, లండ రమణ, బోర ప్రసాదరెడ్డి తదితరులు ఉన్నారు.

12 బీరు సీసాలు స్వాధీనం

పరవాడ: పరవాడ సబ్‌స్టేషన్ సమీపంలో ఓ ఇంట్లో మద్యం విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు శనివారం రాత్రి దాడులు జరిపారు.

ఎస్‌ఐ మల్లేశ్వరరావు తన సిబ్బందితో కలిసి ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన 12 బీరు సీసాలను స్వాధీనం చేసుకొన్నారు. మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ చెప్పారు.

త్వరలో అందుబాటులోకి కల్యాణ మండపం

- కార్పొరేటర్ ముమ్మన దేముడు

సింహాచలం: జీవీఎంసీ 97వవార్డు పరిధి చినముషిడివాడ వుడాకాలనీలో వీఎంఆర్‌డీఏ నిర్మించిన కల్యాణమండపాన్ని త్వరలోఅందుబాటులోకి తీసుకొస్తామని 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు తెలిపారు. టీడీపీ ప్రభుత్వంలో నిలిచిపోయిన మండప నిర్మాణ పనులు పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ చొరవతో పూర్తిచేయడం జరిగిందన్నారు. అది మరిచిపోయి మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో బండారు విమర్శలను తిప్పికొట్టారు. లీజు విషయం తేలకపోవడంతో అందుబాటులోకి రాలేదని ముమ్మన స్పష్టం చేశారు. ఇప్పటికే రెండుసార్లు బహిరంగ వేలం నిర్వహించడం జరిగిందన్నారు. కానీ లీజుకు వచ్చిన వారెవరూ క్వాలిఫై అవలేదన్నారు. దీంతోనే మండపం నిర్వహణ ఆలస్యమైందని, త్వరలోనే కల్యాణమండపాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

పంచ గ్రామాల భూ సమస్య పరిష్కరించాలి

సమైక్య ప్రజా రైతు సంక్షేమ సంఘం నాయకుల డిమాండ్



ర్యాలీ నిర్వహిస్తున్న సమైక్య ప్రజా రైతు సంక్షేమ సంఘ నాయకులు

సింహాచలం: పంచగ్రామాల భూసమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సమైక్య ప్రజా రైతు సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. భూసమస్య పరిష్కరించాలని శనివారం సింహాచలం మార్కెట్ కూడలిలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. దీంతో ట్రాఫిక్ స్తంభించింది. ఈ సందర్భంగా సంఘం కార్యదర్శి టి.వి.కృష్ణంరాజు మాట్లాడుతూ పంచగ్రామాల భూసమస్య పరిష్కారం కొద్ది రోజుల్లోనే చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ ఏమైందని, ఇంకెన్నాళ్లు వేచి ఉండాలన్నారు. సమస్య పరిష్కారానికి కమిటీ ఏర్పాటు చేసి మూడున్నర సంవత్సరాలు గడిచినా నేటికి సమస్య పరిష్కారం కాలేదని దుయ్యబట్టారు. సింహాచలం దేవస్థానానికి 1996–97లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన పట్టాలు తప్పా ఎలాంటి ఆధారాలు లేవని తెలిపారు. పంచగ్రామాల్లో కనీసం ఇళ్ల మరమ్మతులు చేసుకోలేని పరిస్థితి నెలకుందని ఆవేదన వ్యక్తం చేశారు. యధాతథ స్థితి కొనసాగాలని హైకోర్టు తాత్కాలిక ఆర్డర్ ఉందని, దాని ప్రకారం ఇళ్లు, స్థలాలు రిపేర్లు, క్రయవిక్రయాలు, నిర్మాణాలకు అనుమతించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె.రమాప్రభ, సంఘం నాయకులు బి.రమణి, వీబీఎస్.ప్రతాప్, ఎస్.సూర్యారావు, బి.అరుణకుమార్, ఎస్.వి.రమణ, ఎం.రామభద్రరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకోవడానికే 'గడప గడపకు'..

ఎమ్మెల్యే అదీప్‌రాజ్



నాయనమ్మపాలెంలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

సబ్బవరం: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన ప్రతి సమస్యను సకాలంలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. మండలంలోని వంగలి సచివాలయం పరిధిలోని నాయనమ్మపాలెం, టి. జంగాలపాలెం, తెలుకులపాలెం గ్రామాల్లో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు గణాంకాలతో వివరించారు. పలువురు ఓటీఎస్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అదేవిధంగా తెలుకులపాలెం గ్రామస్తుల విన్నపం మేరకు శ్మశాన వాటిక సమస్య పరిష్కస్తామని హామీ ఇచ్చారు. నాయనమ్మపాలెంలో రూ.10 లక్షలతో సామాజిక భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు, బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు కొటాన రాము, మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాలనాయుడు, పార్టీ సీనియర్ నాయకులు సబ్బవరపు నారాయణమూర్తి, కొటాన రమణ,బలిరెడ్డి రాము,గవర కనకరాజు,గవర త్రినాథ్,గవర వెంకట రమణ పాల్గొన్నారు.

గుంత పూడ్చారు



మరిశవానిపాలెం రహదారిలో ఏర్పడిన భారీ గుంత



గుంత పూడుస్తున్న పొక్లెయిన్

సాక్షి ఎఫెక్ట్..

పరవాడ: ఇటీవల సాక్షి దినపత్రికలో ప్రచురితమైన 'భయపెడుతున్న గుంత' కథనానికి మరిశవానిపాలెం గ్రామస్తులు స్పందించారు. పి.బోనంగి-కలపాక రహదారిలో మరిశవానిపాలెం చెరువు వద్ద వర్షాలకు కల్వర్టు వద్ద ఏర్పడిన పెద్ద గుంత ప్రయాణికుల పాలిట శాపంగా మారింది. ఇక్కడ పలు మార్లు ప్రమాదాలు సంభవించాయి. దీంతో ఎవరో వస్తారు అని చూడకుండా గ్రామానికి చెందిన యూత్ నాయకుడు జనపాల రాము ముందడగు వేసి ప్రమాదాలకు కారణమవుతున్న గుంత పూడ్చడానికి గ్రామస్తుల సహకారంతో నడుం బిగించారు. పొక్లెయిన్ సాయంతో శనివారం పూడ్చివేశారు. దీంతో గ్రామ ప్రజలతో పాటు ప్రయాణికులు అభినందనలు తెలిపారు.

సమగ్ర సర్వేతో భూ వివాదాలకు చెక్



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్

సబ్బవరం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర రీసర్వే ద్వారా రైతుల సాగులోని భూములకు సంపూర్ణ హక్కు లభిస్తుందని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ చెప్పారు. మండలంలోని మొగలిపురంలో జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకంలో నిర్వహించనున్న సమగ్ర రీ సర్వేపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు. స్పష్టమైన కొలతలతో నిర్వహించే సర్వేను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు, తహసీల్దార్ బి. సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు సబ్బవరపు నారాయణమూర్తి, పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు యడ్ల నాయుడు, మండల సర్వేయర్ కర్రి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు బోను గంగునాయుడు,బండారు శ్రీను,ఆర్ఐ వీరయ్య పాల్గొన్నారు.

ఘనంగా ధనుర్మాస పూజలు



సింహాచలం వెంకన్న ఆలయంలో విశేష అలంకరణలో గోదాదేవి



పెందుర్తి వెంకటాద్రిపై వెంకన్నకు పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు రామానుజమ్

సింహాచలం: ధనుర్మాస పూజలను పలు ఆలయాల్లో శనివారం విశేషంగా నిర్వహించారు. సింహగిరిపై తెల్లవారుజామున 3 గంటలకు స్వామికి సుప్రభాత సేవ నిర్వహించారు. విశేష ఆరాధన, చతుర్వేద పారాయణం, ఉపనిషత్తు పారాయణం, తిరుప్పావై సేవాకాలం అనంతరం గోదాదేవికి బేడామండపంలో తిరువీధి జరిపారు. ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, వేద పండితులు, అధ్యాపకులు పూజలు నిర్వహించారు.

వెంకన్న ఆలయంలో....
శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి చెందిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ధనుర్మాస పూజలు వైభవంగా నిర్వహించారు. గోదాదేవి అమ్మవారికి విశేష అలంకరణ చేసి వేదిక్పై అధిష్ఠంప జేశారు. తిరుప్పావై సేవాకాలం, పాశుర విన్నప పారాయణ నిర్వహించారు. ఆలయ అర్చకులు భార్గవ్ తదితరులు పూజలు చేశారు.

వెంకటాద్రిపై..
పెందుర్తి వెంకటాద్రిపై ఉదయం తిరుప్పావై సేవాకాలం .. గోదాదేవికి వైభవంగా పూజలు నిర్వహించారు. వెంకన్నకు విశేషంగా అభిషేకాలు, పూజలు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఆలయ అర్చకులు రామానుజమ్ పూజలు నిర్వహించారు.

అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతులు

ఎమ్మెల్యే అదీప్‌రాజ్



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

సింహాచలం: పెందుర్తి నియోజకవర్గంలోని అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ తెలిపారు. జీవీఎంసీ 96వవార్డులో 92.95లక్షలతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెందుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలా ఆదర్శంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అన్నంరెడ్డి అజయ్‌రాజ్, 95వవార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు, మార్కెటింగ్ కమిటీ అధ్యక్షుడు దేవి సాంబ, 96వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఎల్.బి.నాయుడు, 97వవార్డు అధ్యక్షుడు మెంటి మహేష్, మండల పార్టీ అధ్యక్షుడు నక్క కనకరాజు, పార్టీ నాయకులు గొర్లె రామానాయుడు, దాడి రమణ చిట్టి, దాడి ఉమామహేశ్వరరావు, శరగడం నరసింహ మూర్తి, లెక్కల రమేష్, సూరిశెట్టి నూకరత్నం, గొర్లె రాము,లెక్కల వేణు, రమణ,అప్పారావు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

ప్రాంతాల వారీగా కేటాయించిన నిధులు

- రాతిచెరువు జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో రూ.19లక్షలతో సీసీ రోడ్డు.
- దుర్గాలమ్మగుడి నుంచి ఆనందపురం ప్రధాన రోడ్డు వరకు రూ.19.60లక్షలతో సీసీ రోడ్డు.
- రూ.10.75లక్షలతో రాతిచెరువులో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు
- ఏకలవ్యకాలనీలో రూ.18లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం
- ప్రకాష్‌నగర్‌లో రూ. 15.60లక్షలతో సీసీ డ్రైను నిర్మాణం
- మహాలక్ష్మినగర్‌లో రూ.10లక్షలతో ఎస్‌డబ్ల్యూ డ్రైన్ నిర్మాణం

పోటీలతో ప్రతిభ వెలుగులోకి

సింహాద్రి ప్లాంటు హెడ్ సిన్హా



జ్యోతి ప్రజ్వలన చేసి మేధా పోటీలు ప్రారంభిస్తున్న సింహాద్రి ప్లాంటు హెడ్ సిన్హా

పరవాడ: సింహాద్రి ఎన్టీపీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంతీయ స్థాయి మేధా ప్రతియోగిత పోటీలను శనివారం సంస్థ హెడ్ సంజయ్ కుమార్ సిన్హా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీలు విజ్ఞానం పెంపొందించడానికి దోహదపడతాయన్నారు. ప్రాంతీయ స్థాయి మేధా ప్రతియోగిత పోటీల్లో 4 కేటగిరీల కింద దక్షిణ ప్రాంత ప్రధాన కార్యాలయంతో పాటు వివిధ ప్రాజెక్టులకు చెందిన 21 జట్లు పాల్గొన్నాయని చెప్పారు. ఇక్కడి విజేతలు రానున్న రోజుల్లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సీజీఎం(ఫైనాన్స్) బి.రామారావు, ఓ అండ్ ఎం జీఎం డి.పి.పాత్రో, రష్మీరంజన్ పరిడా, జీఎం సంజయ్ దేవదర్, పలువురు ఉన్నతాధికారులు, బాలభారతి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

సబ్బవరం: మండలంలోని ఇరువాడ సర్పంచ్ బలిరెడ్డి లక్ష్మి, కనకరాజు రూపొందించిన పార్టీ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ శనివారం ఆవిష్కరించారు. పార్టీ సీనియర్ నాయకులు బలిరెడ్డి కనకరాజు పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి విశేషంగా సేవలు అందిస్తున్నారని ఎమ్మెల్యే అభినందించారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు



సంక్రాంతి సంబరాల్లో విద్యార్థులు

పరవాడ: మండలంలోని పలు పాఠశాలల్లో శనివారం సంక్రాంతి సంబరాలను అట్టహాసంగా నిర్వహించారు. సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థులు ముగ్గులు వేశారు. గాలిపటాలతో సందడి చేశారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగి పండ్లు పోసి భోగి మంటలు వేయడం ఆకర్షణీయంగా నిలిచింది. సుమేధ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కదలి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.